సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 16 నవంబర్ 2024
పేజీలు 8

## నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా వి.వి.నాయుడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా వి.వి. నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావుని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలో శాంతి భద్రతలు మెరుగుపరిచే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ అడిషనల్ ఎస్పీ కి సూచనలు అందించారు. ముఖ్యంగా క్రమశిక్షణ, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. మిగతా 2లో...

### బీచ్లో పుణ్య స్నానాలు చేసే భక్తుల కోసం...

# అన్ని సౌకర్యాలు కల్పించాం

### మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్లో పుణ్య స్నానాలు చేసే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ లో సముద్రునికి పూజలు, కర్పూర హారతి నిర్వహించి స్నానమాచరించారు. అనంతరం మంత్రి దారి పొడవునా భక్తులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారు ఎక్కడి నుంచి వచ్చారు వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మిగతా 2లో

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చొరవతో

## ప్రమాదాలకు చెక్

### శాశ్వతంగా ప్రమాదాలకు చెక్కుబడినట్లే..



జగ్గయ్యపేట నవంబర్ 15 మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆటో నగర్ లో ఉన్న వెంకట సాయి ఫుడ్ ప్లాజా (హోటల్) వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న విషయం విధితమే. గత ఐదు సంవత్సరాల నుండి అధికారకంగా 16 ప్రమాదాలు జరిగినట్లు అనధికారకంగా ఎన్నో ప్రమాదాలు జరిగి ఉంటాయని ఈ ప్రాంత ప్రజలు తెలుపుతున్నారు. అయినప్పటికీ ఫుడ్ ప్లాజా (హోటల్ )యజమాని తన పలుకుబడితో గత ప్రభుత్వంలో రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులను మభ్యపెట్టి ఎన్ని ప్రమాదాలు జరిగినప్పటికీ తన లాభపేక్ష కోసం జాతీయ రహదారిపై ఉన్న బైపాస్ ను మూసి వేయకుండా చేయడం జరిగింది. ఈ తరుణంలో వెంకట సాయి ఫుడ్ ప్లాజా (హోటల్)వద్ద ఉన్న బైపాస్ ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ హైవే మీద ఉన్న బైపాస్ ని మూయించే దిశగా అధికారులను ఆదేశించడం జరిగింది. అధికారులు తాత్కాలికంగా బారిగేట్స్ సహాయంతో బైపాస్‌ని మూసివేయడం జరిగింది. 2






## పటిష్టవంతంగా

### ఉచిత ఇసుక పాలసీ

వివరాలు 2 లో

## డ్రోన్ ఆపరేటర్లుగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కోవడం ద్వారా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ను నియంత్రించడం, నేరాలును ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో, వివిధ వి. ఐ. పి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు ప్రత్యేకంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ 2 లో

## టీడీపీ నాయకులు కొప్పోలు శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో మహా అన్నదానం

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక కృష్ణలంక రాణిగారితోటలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు కొప్పోలు శ్రీనివాస చౌదరి ఆయన సతీమణి అమ్మాజితో కలిసి పూజా కార్యక్రమాల్లో భాగంగా జ్వాలా తోరణం వెలగించారు. అనంతరం భక్తులకు వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెయ్యి మందికి పైగా ఈ అన్నదానంలో పాల్గొనడం, వారి స్వయంగా వడ్డన చేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని టీడీపీ నాయకులు కొప్పోలు శ్రీనివాస చౌదరి అన్నారు. అన్నదానం చేయడం తమ కుటుంబ భాగ్యంగా భావిస్తున్నామన్నారు. ప్రజలంతా క్షేమంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు రాయరంగమ్మ, వేముల దుర్గారావు, పల్లా సాగర్, బత్తుల బాలయ్య, పత్తి రామారావు, వేముల శ్రీను, మొకర అప్పల నాయుడు, పగడాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

(కృష్ణలంక, మేజర్ న్యూస్)





(మొదటిపేజీ తరువాయి)

## నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌గా వి.వి.నాయుడు

నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు మాట్లాడుతూ జిల్లా అడిషనల్ ఎస్పీగా చార్జి తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, పోలీస్ సంక్షేమం, సమర్థవంతమైన పోలీసు సేవలను ప్రజలకు అందజేయడంలో తమ వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు 1991 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీసు శాఖలో ప్రవేశించి వివిధ విభాగాలలో, వివిధ హోదాలలో పని చేస్తూ 2024వ సంవత్సరం ఆగస్టు నెలలో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది, సాధారణ బదిలీలలో భాగంగా ఈ రోజు కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు చేపట్టినారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చొరవతో ప్రమాదాలకు చెక్




కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాల పట్ల ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో అసహనం చెందిన ప్రజలు స్థానిక శాసనసభ్యులు స్పందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ శాశ్వతమైన డివైడర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. శాశ్వతంగా పరిష్కారం చూపినట్లయితే ప్రమాదాలకు చెక్ పెట్టినట్లే....

## డ్రోన్ ఆపరేటర్లుగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్



విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలోనే మొట్టమొదటిసారిగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కెమెరాలను ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసులు లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ,ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, అక్రమ ఇసుక రవాణా పై, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/ సేవించడం /విక్రయించడం మొదలగు అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వలెన్స్ నిర్వహించి వాటి నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో డ్రోన్ ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసుల పని తీరు పరిశీలించి వారికి పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది. అదేవిధంగా శిక్షణ తీసుకున్న మహిళా సిబ్బంది నీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్‌తో పాటు డిసిపి గౌతమి షాలి, ఇన్స్పెక్టర్ హనీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాపారావు సత్కరించిన టీడీపీ నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మత్స్యకార విభాగ చైర్మన్ గా నియమితులైన సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ని ఘనంగా సన్మానించారు. శుక్రవారం విజయవాడలో జనసేన కార్యాలయంలో ఆయనను కలిసిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావుతో పాటు పలువురు పాపారావు ని దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# బీచ్లో పుణ్య స్నానాలు చేసే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించాం





(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు నదులు, సముద్రాలలో పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాల్లో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు ప్రతి సంవత్సరం మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు స్నానమాచరిస్తుంటారన్నారు. వారి సౌకర్యం కోసం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలు జరుగుతున్నాయని రాత్రంతా అక్కడ భక్తులు జాగరణ చేసి ఇక్కడికి వచ్చి స్నానమాచరిస్తుంటారన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులన్నీ విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. రెవిన్యూ,పోలీసు సిబ్బంది 500 మందికి పైగా ఈరోజు రద్దీ నియంత్రణ చేస్తున్నారని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఫాల్కన్ వాహనాన్ని ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరా ద్వారా ఎప్పటికప్పుడు మొత్తం చుట్టుపక్కల ప్రాంతాల్ని వ్యవస్థను అంతటిని పరిశీలిస్తున్నామన్నారు. మత్స్య శాఖ ద్వారా పడవలు, 60 మందికి పైగా గజఈతగాల్లను ఏర్పాటు చేసి ఏర్పాటు చేశామన్నారు. నీటి ప్రవాహము, లోతు స్థాయిని బట్టి గుంజలు నాటి తాళ్లు కట్టి భక్తులకు ఆ లోపలే స్నాన ఆచరించే విధంగా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ గత నాలుగయిదు రోజులు నుంచి రెవెన్యూ, పోలీసు, పారిశుధ్య సిబ్బంది మంగినిపూడి బీచ్ ప్రాంతంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. దేవాదాయ శాఖ ద్వారా పులిహోర ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దాదాపు 1000 లీటర్లకు పైగా పాలను చిన్నపిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి టాగింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొంటున్న వారందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం మంత్రివర్యులు బీచ్ ఒడ్డున శివలింగానికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రివర్యులు జిల్లా ఎస్పీతో కలిసి ఫాల్కన్ వాహనంలో డ్రోన్ ద్వారా తీసిన చిత్రాలు మానిటర్లో పరిశీలించారు. తదుపరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో చిన్న పిల్లల చేతికి ట్యాగులు వేసి పాలను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ మచిలీపట్నం డిఎస్పి అబ్దుల్ సుభాని మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పలువురు రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితర అధికారులు అనధికారులు, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయ సోపానాలు గ్రంథాలయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల విజయ సోపానాలకు గ్రంథాలయాలు ఎంత గానో ఉపయోగపడతాయని, పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని తహసిల్దార్ కే నాగ మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక గ్రేడ్ 1 గ్రంథాలయంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని విద్యార్థులు తరచూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయటం ద్వారా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోగలరని చెప్పారు. హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి అరగంట పాటు పుస్తక పఠనం చేయడం ద్వారా జ్ఞాపక శక్తిని పెంచుకోవడంతోపాటు కొత్త విషయాలను తెలుసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆకులు ప్రసాద్,నవజీవన్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ కొండవీటి ఈశ్వరరావ, కరుణ శ్రీ, చంద్రశేఖర్ల తో పాటు పలువురు పాల్గొనగా వివిధ పాఠశాలల కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్వాలా తోరణం, కార్తీక దీపోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రాత్రి చల్లపల్లి మండలం నడకుదురులోని ప్రాచీన శైవక్షేత్రం శ్రీ పృథ్వీశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవస్థాన సమగ్ర అభివృద్ధి కర్త మండవ రవీంద్ర, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు విచ్చేసి స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దంపతులు, మండవ రవీంద్ర - రమణ కుమారి దంపతులు, దేవస్థానం ఈఓ యార్లగడ్డ వాసు - పద్మ దంపతులు, భక్తులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వందలాది భక్తుల సమక్షంలో జ్వాలాతోరణం వెలిగించారు.

# పటిష్టవంతంగా ఉచిత ఇసుక పాలసీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక పాలసీ పటిష్టవంతంగా అమలుచేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఇసుక రీచ్ లలో మిషనరీ, భారీ వాహనాలు అనుమతించకుండా చూడాలని, ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అరికట్టాలని, ఇందుకోసం ఇసుక రీచ్ ల ప్రవేశ మార్గాల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, ప్రతి రీచ్ కు ఇంచార్జ్ అధికారులను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా, డివిజన్, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు ఇసుక రీచ్ ల తనిఖీలు నిర్వహించి, ఉచిత ఇసుక సరఫరా సజావుగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ నిబంధనలు, నది పరిరక్షణ చట్టం, వాల్టా చట్ట నిబంధనలు, హైకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించేలా టెక్నికల్ బృందాలు పిరియాడికల్ తనిఖీలు నిర్వహించాలన్నారు. బందరు పోర్టు అభివృద్ధి పనులకు, ఎయిర్పోర్ట్ అభివృద్ధి పనులకు, ఉపాధి హామీ పనులకు ఇసుక సరఫరా కోసం జిల్లాలో రెండు రీచ్ లు కేటాయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, కమిటీ వైస్ చైర్మన్ గీతాంజలి శర్మ, ఏఎస్పి వివి నాయుడు, గనుల శాఖ ఉపసంచాలకులు కే. శ్రీనివాస్ కుమార్, జిల్లా భూగర్భ జల ఉపసంచాలకులు డి. విజయవర్ధన్ రావు, ఇరిగేషన్ ఈఈ కేసి డివిజన్ రవి కిరణ్, రవాణా శాఖ ఎంవిఐ సిద్ధిక్, స్టేట్ టాక్స్ డిపార్ట్మెంట్ జీఎస్టీ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంకే మీనా జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్థానిక వినియోగం కోసం ముందస్తు సమాచారం, రిజిస్ట్రేషన్లు, ఇసుక సరఫరా పరిస్థితి, మాన్యువల్ రీచ్‌ల నిర్వహణ, టెండర్ల ఖరారు, రేటు స్థిరీకరణ, బల్క్ యూజర్ సమస్యలు, జిల్లాలో ప్రస్తుత ధరలు, స్వీకరించిన ఫిర్యాదులు, పరిష్కారాలు, వచ్చిన ఇసుక ఆర్డర్ల పోస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో ఉచిత ఇసుక పాలసీ అమలు వివరించారు.

# 5 ఎంజి విండ్సర్స్‌తో ఇండియన్ ఒలంపిక్ మెడలిస్ట్స్ 2024కు సత్కారం




## భారతదేశం గర్వించేలా చేసిన అచంచలమైన అంకితభావం, అభిరుచి, దృఢ సంకల్పానికి గుర్తింపు

**విజయవాడ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** ఒలంపిక్స్ 2024లో భారత క్రీడాకారుల గొప్ప సామర్థ్యాన్ని ప్రదర్శించి గౌరవనీయమైన స్థానం పొందారు, కాబోయే ఇతర భవిష్య అథ్లెట్స్ కు ఆదర్శంగా నిలిచారు. వారి కఠోర శ్రమ, శ్రేష్టత కోసం వారి నిరంతర కృషికి గుర్తింపుగా, జేఎస్ డబ్ల్యూ గ్రూప్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వారి భారతదేశపు ఇంటిలిజెంట్ సియువి, ఇండియన్ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ కార్ మార్కెట్ లో సంచలనం కలిగించిన కొత్త ఎంజి విండ్సర్ తో ఈ క్రీడాకారులను గౌరవించింది. భారతదేశం నుండి ఒలంపిక్ మెడలిస్ట్ లు పాల్గొని, జావ్ లిన్ త్రో, పిస్టల్ & రైఫిల్ షూటింగ్, రెస్లింగ్, హాకీ వంటి వివిధ క్రీడా కార్యక్రమాలలో పతకాలు గెలిచారు. ఈ గౌరవనీయులైన ఒలంపియన్స్ ఛండీఘర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో కంపెనీ వారి ప్రతినిధుల నుండి తమ కొత్త ఎంజి విండ్సర్స్ తాళం చెవులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇతర అధికారులలో పార్థ్ జిందాల్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, రాజీవ్ చాబా, సిఇఓ ఎమిరైటస్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, బిజు బలేంద్రన్, మేనేజింగ్ డైరెక్టర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, గౌరవ్ గుప్తా, ఛీఫ్ గ్రోత్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, సతీందర్ సింగ్ బాజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, దేశవ్యాప్తంగా ఉన్న ఎంజి యొక్క వివిధ డీలర్ భాగస్వాములు ఉన్నారు. భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్ ను ప్రారంభించిన నాటి నుండి కస్టమర్ల నుండి ప్రోత్సాహకర ప్రతిస్పందన అందుకుంటోంది. బుక్కింగ్స్ ప్రారంభమైన నాటి నుండి 24 గంటల లోగా, ఇది 15,000 బుక్కింగ్స్ ను సంపాదించింది, అక్టోబర్ నెలలో ఉత్తమంగా విక్రయించబడే ప్యాసింజర్ ఎలక్ట్రిక్ కారుగా అభివృద్ధి చెందింది. ఎంజి విండ్సర్ సెడాన్ సౌకర్యం, ఎస్ యువి విస్తరణను కలిపి కస్టమర్లకు బిజినెస్-శ్రేణికి చెందిన విలాసవంతమైన అనుభవం అందిస్తోంది. ఇది ఆధునిక ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన, విలాసమైన ఇంటీరియర్లు అందిస్తోంది, భద్రతకు హామీ ఇస్తోంది, స్మార్ట్ కనక్టివిటి, డ్రైవింగ్ చేయడంలో సౌకర్యం, ఇంకా ఎన్నో హై-టెక్ ఫీచర్లను అందిస్తోంది. ఇంకా, బ్యాటరీ-ఏజ్-ఏ-సర్వీస్ వంటి వివిధ చొరవల ద్వారా కస్టమర్లకు యాజమాన్యత్వం గురించి పూర్తి మనశ్శాంతిని కలగచేస్తోంది. ఇది మొదటి యజమానికి బ్యాటరీ పైన జీవితాంతం వారంటీ ఇస్తుంది, మూడేళ్ల తరువాత గ్యారంటీ 60% బైబ్యాక్, ఎంజి యాప్ ద్వారా ఈహబ్ ని ఉపయోగించి పబ్లిక్ ఛార్జర్లతో ఉచితంగా ఒక ఏడాది వరకు ఛార్జింగ్ చేయవచ్చు. ఎంజి విండ్సర్ లో ఐపి 67చే ధృవీకరించబడిన 38 కిలోవాట్ లిథియన్ బ్యాటరీ ప్యాక్ అమర్చబడింది, ఇది సింగిల్ ఛార్జీతో 332 కి.మి. ఏఆర్ఏఐ ధృవీకరణ రేంజ్ ఫలితాన్ని ఇచ్చు నాలుగు డ్రైవింగ్ మోడ్స్ (ఇకో ం ఇకో, నార్మల్, స్పోర్ట్) ద్వారా, 100కిలో వాట్ (136పిఎస్) పవర్, 200ఎన్ఎం టార్క్ యొక్క ప్రభావితపరిచే పెర్ఫార్మెన్స్ ను అందచేస్తోంది.

# నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటించిన ఆయ్..

## ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!




**అమరావతి, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో కొత్త సినిమాతో మీ ముందుకు రాబోతోంది. టాలీవుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లో సూపర్హిట్గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తోంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఆయ్ నవంబర్ 17, ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే! ఈ సినిమా కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుంది. కార్తీక్(నార్నె నితిన్), సుబ్బు(కసిరెడ్డి రాజ్కుమార్), హరి( అంకిత్ కొయ్య) చిన్నపటినుంచు మంచి స్నేహితులు. వర్క్ ఫ్రమ్ హోం కోసం ఊరికి వచ్చిన కార్తీక్ పల్లవి(నయని సారిక) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు.

ఆమె కూడా అతడిని ఇష్ట పడుతుంది. అదే అమ్మాయిని సుబ్బు కూడా ప్రేమిస్తాడు. మరి పల్లవి ఎవరిని ప్రేమిస్తుంది..? వారికి ఎదురైన అడ్డంకులను ఎలా పరిష్కరించారు? అనేది తెలియాలంటే జీ తెలుగులో ఈ ఆదివారం ప్రసారమయ్యే ఆయ్ సినిమా చూడాల్సిందే... అంజి కె మణిపుత్ర దర్శకత్వంలో రూపొందిన ఆయ్ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్గా రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఆకట్టుకునే లవ్ ట్రాక్తో పాటు కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో ఆద్యంతం అలరించి సూపర్ హిట్గా నిలిచింది. ఆసక్తికరమైన కథాంశం, ఊహించని ట్విస్ట్ లతో ప్రేక్షకులను మెప్పించిన ఆయ్ సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి.

# రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వా విద్యార్థులు ఎంపిక



**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** కత్తి పట్టిన ఏకత్వా పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి అండర్ 19 పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యావతి శుక్రవారం తెలిపారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో ఎనిమిదివ తరగతి చదువుతున్న దేవిశ్రీ దీపక్ శాబర్ విభాగంలో, మండల కార్తీక్ ఫోయిల్ విభాగంలో, మండల యస్వంత్ ఇప్పి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం రాష్ట్రస్థాయి ఎంపికైన ముగ్గురు క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాఠశాల అధినేతలు అమరనేని రమేష్ బాబు, జ్యోతి ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛమిచ్చి ఎంతగానో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు కర్నూలు జిల్లాలోని నవంబర్ 26, 27, 28 తేదీలలో జరగబోయే అండర్ 19 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామం, ఆటలాడడం వలన విద్యార్థుల మేధో శక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయమ విద్యా విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అమరనేని మనోజ్, కార్తీక్, సింధూర, శాంతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ధీమంత్ సాయి పుట్టినరోజు వేడుకలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరులో ఘనంగా జరిగిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన యుడు ధీమంత్ సాయి పుట్టినరోజు వేడుకలు టీం రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉయ్యూరు వెంకటరమణ రామిశెట్టి నారాయణస్వామి చెనమోలు లక్ష్మీ ప్రసన్నకుమార్,132 బూత్ కమిటీ కన్వీనర్ చనమోలు నారాయణ, పరికల నవీన్, పజ్జూరు శరత్, షేక్ నాగుర్ బాబు, నాగబాబు,,కోలా స్వామి, చట్టు రవి,రామిశెట్టి నారాయణ, జిలాని,భూక్య నాగరాజు, పోతురాజు అశోక్,,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## హృదయం ఆకారంలో అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ డ్యూయల్ లేయర్ జెల్లీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ పర్ఫెట్టి వాన్ మెల్లీ సంస్థ నుండి దిగ్గజపు బ్రాండ్ అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ, భారత దేశపు మొదటి హృదయం ఆకారపు, డ్యూయల్ లేయర్ జెల్లీని పరిచయం చేసింది. అందుబాటులో ఉండే విధంగా కేవలం రూ.2కి లభించే ఈ జెల్లీ.. మృదువైన ఫోమీ పొర, జెల్లీ పొరతో మృదువైన, నమిలే అనుభవానికి దారితీస్తుంది. రుచికరమైన స్ట్రాబెర్రీ రుచి, వినూత్నమైన డ్యూయల్ లేయర్ ఆకృతితో, అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ హార్ట్ ప్రీమియం ఆఫరింగ్ ను సరసమైన ధరలలో పొందడానికి అన్వేషిస్తున్న వినియోగదారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉంది.

## మీ ఊపిరితిత్తుల పనితీరుని తెలుసుకోండి

**విజయవాడ మేజర్ న్యూస్ :** వరల్డ్ సీఓపీడీ డే 2024 సందర్భంగా ఆరోగ్య నిపుణులు లంగ్ హెల్త్ గురించి తెలుసుకోవడం, అర్థంచేసుకోవడం చాలా ప్రాముఖ్యం అని నొక్కిచెప్తున్నారు. ఇది ఈ సంవత్సరం, "మీ ఊపిరితిత్తుల పనితీరుని తెలుసుకోండి" అనే అంశంతో ముడిపడి ఉంది. ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష ప్రాముఖ్యతపై విజయవాడకు చెందిన కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఎం.ఎస్.గోపాలకృష్ణ మాట్లాడుతూ, సిఓపీడీ లాంటి దీర్ఘకాలిక శ్వాసకోశ రోగాన్ని ముందుగానే గుర్తించడం, చికిత్స ఇవ్వడం వల్ల ముందు ముందు మరిన్ని సమస్యలు రాకుండా నివారించొచ్చని అన్నారు. కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ గుత్తా లోకేష్ మాట్లాడుతూ, సిఓపీడిని జాగ్రత్తగా చూసుకోవడానికి బ్రోంకోడైలేటర్ ఇన్హేలర్లు వాడడం ముఖ్యమని అన్నారు. పల్మోనరీ రీహాబిలిటేషన్ ప్రోగ్రామ్ వల్ల జీవితం నాణ్యతని పెంచుతాయని తెలిపారు. వాస్తవానికి ఊపిరి పీల్చుకునే సరైన టెక్నిక్ తెలీక ఇబ్బందిపడే కొంతమంది పేషెంట్లకి, నెబ్యులైజ్డ్ చికిత్సని ఇవ్వడానికి ప్రయత్నించొచ్చని వివరించారు. ఎలాంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయనే విషయాల గురించి అవగాహన పెంచడం అత్యంత ప్రధానమని, తద్వారా పేషెంట్లకు సరైన సమయానికి, సరైన చికిత్స, మద్దతు దొరుకుతాయని పేర్కొన్నారు.

## సంవత్సరాంతపు ఆఫర్లతో టొయోటా కిర్లోస్కర్ లిమిటెడ్ ఎడిషన్లు




**గుంటూరు మేజర్ న్యూస్ :** టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) దాని ప్రసిద్ధ మోడళ్లైన గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తరువాత, స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగదారుల కేంద్రీకృత పట్ల టొయోటా యొక్క నిబద్ధతను మరింత ముందుకు తీసుకువెళ్లింది. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా, టొయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్, రూమియన్ (సీఎన్జీ మోడల్‌లు మినహా)లో రూ. 1 లక్ష పైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్‌లను అందిస్తోంది. అద్భుతమైన వినియోగదారు ప్రయోజనాలు డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయి.

## పోతురాజు వాసు, కిరణ్ మాస్టార్లకు పితృవియోగం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పోతురాజు వాసు, కిరణ్ మాస్టార్లకు పితృవియోగం కలిగింది. జి.కొండూరు గ్రామ ప్రముఖులు పోతురాజు అక్కయ్య (70) వయోభారం మీదపడటంతో అనారోగ్యానికి గురై గురువారం రాత్రి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పోతురాజు అక్కయ్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. పోతురాజు వాసు కిరణ్ మాస్టార్లను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.నేడు శుక్రవారం ఉదయం 12 గంటలలోపు జి.కొండూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.




## వయోజన విద్యా కేంద్రాల వాలంటీర్లకు శిక్షణ

**పామర్రు నవంబర్ 15 మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులుగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఉల్లాస్' పథకం కింద ఎంపికైన వాలంటీర్లకు పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా 15 సంవత్సరాల వయస్సు పైబడి నిరక్షరాస్యులు గా ఉన్నవారికి ప్రత్యేక శిక్షణ ద్వారా వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. 3సం.ల పాటు కొనసాగనున్న ఈ పథకంలో భాగంగా 2024 -25 సంవత్సరంలో 350 మందిని ఈ పథకం కింద విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేశారు. ఇందుకోసం 35 నిరంతర విద్యా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎండిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ అజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాసరావులతో పాటు మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులు వాలంటీర్లుగా ఎంపికైన వెలుగు వివో లకు శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివోలు నిరక్షరాస్యులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలను వారు వివరించారు.

## వృద్ధాశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేత




**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చవట నాగేశ్వరరావు మాతృమూర్తి చవట వెంకట నరసమ్మ 21వ వర్ధంతి సందర్భంగా వారి తల్లిరిని స్మరించుకుంటూ లచ్చపాలెంలో ఉన్నటువంటి వృద్ధాశ్రమం వారికి కూరగాయలు, బియ్యం, నిత్యవసర వస్తువులు, అల్పాహారం, పంపిణీ చేయడం చేశారు.. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వారు మాట్లాడుతూ పెద్దలను స్మరించుకుంటూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయటం ఆనందదాయకం అని సంతోషం వ్యక్తం చేశారు.,ఈ కార్యక్రమంలో వెంకట నరసమ్మ మనవడు డాక్టర్ లోకేష్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య గ, మారం రమేష్ పాల్గొన్నారు.

## నూతన చర్చి ప్రారంభోత్సవంలో తన్నీరు నాగేశ్వరరావు





**జగ్గయ్యపేట,నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలో ముక్త్యాల గ్రామంలో నూతనముగా నిర్మించిన షారోను క్రీస్తు ప్రార్ధన మందిరము ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు వైస్సార్సిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం దేవుని సేవ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు అని ఆయన తెలిపారు.యేసుక్రీస్తు చెప్పిన విధంగా అందరూ ప్రేమ,దయ,జాలితో పాటు సన్మార్గంలో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, నంబూరి రవి, లాహోరి బద్దు నాయక్,సూరిబాబు,పింగళి నరసింహారెడ్డి, పెయింటర్ యేసుపాదం, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయం కిటకిట



**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా శివనామస్మరణతో రామలింగేశ్వర స్వామి దేవాలయం మారు మోగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామునుండే భక్తులు దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించుకున్నారు. తెల్లవారుజాము నుండే భారీ సంఖ్యలో భక్తులు దేవాలయానికి చేరుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా సీఐ వైవి ఎల్ నాయుడు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దేవాలయ సమీపంలో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిఐ సతీష్, ఎస్ఐ నరేష్ ఏర్పాటు చేశారు.సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ అభిమన్యు భక్తులకు ఇబ్బందులు లేకుండా బందోబస్తు చేశారు.ప్రత్యేకంగా ఈ కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు,విష్ణువు నెలవైన పుణ్యక్షేత్రాల్లో భగవంతుడిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. మాసం అంటే శివుడికి అత్యంత ప్రీతికరమైన నెలగా చెబుతారు.. ఈ మాసంలో ప్రతీ శైవ క్షేత్రంతో పాటు.. ప్రతీ శివాలయంలోనూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తూ.. కార్తీక దీపాలను వెలిగిస్తూ.. తమ మొక్కులను తీర్చుకున్నారు.శివునికి ప్రీతికరమైన రోజు... దీంతో నందిగామ పట్టణంలో శివాలయం భక్తులతో కిక్కిరిసింది. శివుని దర్శనానికి భక్తులు తరలివచ్చారు. భక్తులు తెల్లవారుజాము నుండే కార్తీక దీపాలను వెలిగించారు.శివయ్య అభిషేక ప్రియుడు. కార్తీక పౌర్ణమి రోజున ఎవరినా శివయ్యకు గంగాజలంతో కానీ లేదా జలంతో కానీ అభిషేకం చేయడం వలన శివయ్య అనుగ్రహం లభిస్తుంది. పరమశివుడు ప్రసన్నం అయ్యి కష్టాల నుంచి బయట పడేస్తాడు అనీ కుటుంబ సభ్యులతో కలిసి అందరూ అభిషేకంలో పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ పంపును పరిశీలించిన తన్నీరు



**జగ్గయ్యపేట,నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పట్టణానికి మంచినీటిని సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ పంప్ హౌస్ ను నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే ఈ పంప్ హౌస్ వద్ద పరిస్థితి దారుణంగా అస్తవ్యస్తంగా తయారైందని ఇటీవల వచ్చిన వరదల కారణంగా పంప్ హౌస్ లో బురద పేరుకుపోయి ఉండటం వల్ల మోటార్లు కాలిపోవడం, క్లోరినేషన్ గ్యాస్ ట్యాంక్ కూడా డామేజ్ అవ్వటం గురువారం రోజున జనరేటర్ షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోవడం జరిగిందని అన్నారు. పంప్ హౌస్ నుండి ప్రతిరోజు వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయి పక్కనే ఉన్న పొలాల్లోకి వేలాది లీటర్లు నీరు వెళ్లి త్రాగునీరు వృధా అవుతుందని అన్నారు. అంతేకాకుండా పాత వాల్బుని తొలగించి నూతనంగా కొత్త వాల్బుని 60హెచ్పి మోటార్ కి అదే విధంగా 40 హెచ్పి మోటర్ కి అనుసంధానం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. కృష్ణా జలాలు ముక్త్యాల నుంచి పంపింగ్ జరిగే పైప్ లైన్ సైజు జగ్గయ్యపేట పంప్ హౌస్ దగ్గర ఉన్నటువంటి వాల్ సైజు వేరుగా ఉండటం తద్వారా వాటర్ పంపిణీ సక్రమంగా జరగకపోవడం పంప్ హౌస్ లో స్టాండ్ బై మోటార్స్ గా ఎప్పుడూ అందుబాటులో లేకుండా ఉండటం ఏదైనా మోటార్ రిపేర్ వస్తే రోజుల తరబడి జగ్గయ్యపేటకి నీరు అందించలేక పోవడం జరుగుతుందని అన్నారు. పంప్ హౌస్ లో శుభ్రత నియమాలు కూడా పాటించడం లేదు ఎయిర్ వాల్ దగ్గర లీకేజీలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నవి దీని వలన వాటర్ కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తెలియజేస్తూ గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి హయాంలో కృష్ణా జలాలును పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వరదలు వచ్చిన తర్వాత పూర్తిగా కృష్ణ జలాలు అందించలేకపోవడం మళ్లీ తిరిగి పాలేరు నదిలోని వాటర్ ను జగ్గయ్యపేటకు అందించటం పాలేరు నదిలో ఇతరత్రా కలుషితపు నీరు కూడా కలిసి అవకాశం ఉందని అన్నారు. వీలైనంత త్వరగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వెంటనే స్పందించి ఈ విషయమై సురక్షితమైన మంచినీరుని జగ్గయ్యపేట ప్రజలకు అందించే విధంగా చూడాలని లేనియెడల కొద్ది రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము పోరాటం చేయవలసి వస్తుందని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు చౌడవరపు జగదీష్,మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, నంబూరి రవి, లాహోరి బద్దు నాయక్, సూరిబాబు,పింగళి నరసింహారెడ్డి, పెయింటర్ యేసుపాదం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే వక్కలగడ్డ సహకార సంఘానికి దేశ స్థాయి గుర్తింపు

### జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సమిష్టి కృషితోనే వక్కలగడ్డ సహకార సంఘానికి దేశ స్థాయి లో గుర్తింపు లభించిందని కృష్ణాజిల్లా సహకార అధికారి కే. చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ పీఏసీఎస్ ఆవరణలో సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడు తూ సహకార సంఘం కుటుంబ వ్యవస్థ లాంటిదని కుటుంబ సభ్యులంతా కూర్చొని చర్చించుకున్నట్లుగా సంఘ సభ్యులంతా ఒకచోట చేరి చర్చించుకునేందుకు సహకార వారోత్సవాలు దోహదపడతాయన్నారు. సంఘంలో ఇప్పటివరకు సాధించిన అభివృద్ధి, ఇకపై చేయాల్సిన కార్యాచరణల పై చర్చించుకునేందుకే సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకలగడ్డ సహకార సంఘానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, సంఘ సభ్యులు సిబ్బంది సమిష్టి సహకారంతోనే ఈ గుర్తింపు లభించిందని అభినందించారు. విభాగ సహకార అధికారి వి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 213 సహకార సంఘాలు ఉంటే అందులోవక్కలగడ్డకు ప్రత్యేక స్థానం ఉందని అభినందిం చారు. వికసితభారత్ సహకారం చేసేందుకు సహకార సంఘాల పాత్ర కీలకంఅని పేర్కొన్నారు. దేశంలో సహకార రంగానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసారంటే సహకార రంగానికి ఉన్న ప్రముఖ్యత గుర్తించలన్నారు.



భారతదేశంలో 65% జనాభా వివిధ రకాల సహకార సంఘాల మీద ఆధారపడి జీవిస్తూ ఉంటారని, సహకార సంఘాలు అభివృద్ధి చెందుతూనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. సంఘాల అభివృద్ధి సభ్యుల ఐక్యత పై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సహకార సంఘాలను పూర్తిస్థాయి కంప్యూటరీ కరణ ప్రక్రియ జరుగుతుందని, జాతీయ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు కార్యచరణ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. సహకార సంఘాలు బలోపేతానికి ఇతర వ్యాపార రంగాల వైపు ముగ్గు చూపుతున్నామని అందులో భాగంగా పెట్రోల్ బంకుల నిర్వహణ, మందుల షాపు, గ్యాస్ గోడౌన్ లో వంటి వ్యాపారాలను సైతం సొసైటీల ద్వారా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.సభాధ్యక్షుడు, సంఘ మాజీ అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వక్కలగడ్డ సహకార సంఘానికి దేశస్థాయిలో గుర్తింపు రావడానికి సభ్యుల సహకారం, సిబ్బంది కృషి ఉందని పేర్కొన్నారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి డి నాగమల్లేశ్వరరావు, చల్లపల్లికేడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ వై నాగరాజుకుమారి, పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జ్ కె వినయ్ కుమార్, జోనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కే. భోజ రంగరాజులు ప్రసంగించగా మండల పరిధిలోని వివిధ సహకార సంఘాల సీఈవోలు సంఘ సభ్యులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత జిల్లా సహకార అధికారి కే చంద్రశేఖర్ రెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. రైతులతో కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు.

# ఔెట్ ఫాల్ డ్రైన్ల నిర్వహణలో స్కాడా సిస్టం ఉపయోగించండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతికత ను ఉపయోగించి అవుట్ ఫాల్ డ్రైవర్ నిర్వహణ చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కేఎల్ రావు నగర్ ఔెట్ ఫాల్ డ్రైన్, వరద ప్రభావిత ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, కండ్రిక రాజీవ్ నగర్, బుడమేరు పరివాహక ప్రాంతాలు, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కే ఎల్ రావు నగర్ లోన అవుట్ ఫాల్ డ్రైన్‌ను పరిశీలించి, పూడికలు తీసి నీటి ప్రవాహా నికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను అదిరించారు. సెన్సార్స్ తో పనిచేసే స్కాడా (సూపర్వైజరి కంట్రోల్ అండ్ డేటా ఎక్విజేషన్ ) సిస్టంతో నీటి ప్రవాహం తెలుసుకునేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సిస్టం ద్వారా వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా డ్రైనలలో ప్రవహించేటట్టుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కాడా ద్వారా ఎక్కడెక్కడ నీటి ప్రవాహం తగ్గిందో తెలుస్తుందని, తద్వారా ఆ డ్రైన్లలో పూడికలు తీసి నీటి ప్రవాహం లో ఆటకం లేకుండా చూసేటట్టుగా చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నగరాన్ని గుంతలు లేని నగరంగా చేయాలని అధికారులను ఆదేశించారు. తన పర్యటనలు రోడ్డు పైనున్న ఒక గుంతను గమనించి, ఇంజనీరింగ్ సిబ్బంది దానిపై ఇప్పుడు వరుకు ఎటువంటి చర్యలు తీసుకోనందుకు ఆగ్రహం వ్యక్తం చేసి పనిలో జాప్యం వహిస్తే ఖఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ఉన్న గుంతలను త్వరితగతిన పూడ్చాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సర్కిల్-2 పరిధిలో గల వరద ప్రభావిత ప్రాంతీలైనా బుడమేరు వంతన్న, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ నుండి నున్న సరిహద్దు వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాడైపోయిన రోడ్లు, డివైడర్లు, పేవర్ బ్లాక్స్, ఫుట్ పాత్లు త్వరితగతిన మరమతులు చేసి ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అనుమతి పొందిన పనులను వెంటనే మొదలుపెట్టమని, మొదలుపెట్టిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి,జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ,పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ యేసుపాదం పాదం, ఇతర సానిటేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## 13వ వార్డు లో పర్యటించిన కమిషనర్ రమణబాబు

**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం పట్టణ పరిధి లోని 13వ వార్డు మున్సిపల్ కమిషనర్ రమణబాబు పర్యటించారు. సదరు పర్యటన సమయములో వార్డు వద్ద ప్రజల వద్ద నుండి పారిశుద్ధ్యమునకు సంబంధించిన సమస్యలు పరిష్కరించవలసినదిగాను, వార్డుల యందు కుక్కుల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారని సమస్యను పరిష్కరించవలసినదిగా కోరినందున సదరు విషయములో తగు చర్యలు తీసుకొనవలసినదిగా సంభంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ వారిని, వార్డులో మంచి నీటి సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులో మంచినీటిని సరఫరా చేయు పైపు లైను లీకేజి అగుచూ డ్రైనేజి పైపు లైనులో కలుస్తున్నందున సత్వరమే పైపు లైను లీకేజిను మరమ్మత్తు చేయవలసినదిగా వార్డు ఎమినిటీస్ సెక్రెటరీస్ వారికి ఆదేశములు జారీ చేశారు. వార్డులో అభివృద్ధి కార్యక్రమములు చేపట్టు నిమిత్తము ఆర్థిక పరమైన అంశములను ఉన్నతాధికారులకు పంపిన తదుపరి ఉన్నతాధికారులు వద్ద నుండి తగు అనుమతి వచ్చిన పిదప అభివృద్ధి కార్యక్రమములు చేపట్టబడునని శ్రీయుత కమీషనర్ తెలిపారు. వార్డు పర్యటనలో వార్డు ఇంచార్జ్ సభ్యులు ఈపూరి నాగేశ్వరరావు,,వార్డు కౌన్సిలర్ జి.శేషుకుమారి, పురపాలకసంఘ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆశా వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణ విద్యా సంస్థలలో బాలల దినోత్సవం




**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా నందిగామలోని శ్రీ రామకృష్ణ విద్యా సంస్థలు, ఏవి రవి ప్రకాష్ మెమోరియల్ హై స్కూల్‌లో పాల్గొని, పిల్లలకు ప్రత్యేక సలహాలు సూచనలు నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి అందజేశారు.పి శ్రీనివాసరావు సతీమణి, న్యాయమూర్తి దీప్తి వేములని ఘనంగా రామకృష్ణ విద్యా సంస్థలు అధినేతలు అయిన సీనియర్ న్యాయవాదివి సత్యనారాయణ మూర్తి దంపతులు, న్యాయవాది పూర్ణేష్ దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, కే అప్పాజీ, కాంతారావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన పోస్టల్ ఉద్యోగి

**తప్పుడు ధ్రువపత్రాలతో కబ్జా చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు విజయరాజు ఫిర్యాదు**



**జగ్గయ్యపేట, నవంబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో తొర్రగుంటపాలెం గ్రామం లోని సర్వే నెంబర్ 02 లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి పోతురాజు వీర వసంతరావు పై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు జి. విజయరాజు పిర్యాదు చేశారు.వారు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని తొర్రగుంటపాలెం గ్రామంలో సర్వేనెంబర్ రెండులోని భూమి య. 0.57 సెంట్లు ప్రభుత్వ భూమిగా ఉన్నది. ఈ భూమి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్నందున దాదాపు కోటి రూపాయల విలువ కలిగి ఉంది.ప్రభుత్వ భూమిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న పోతురాజు వీర వసంతరావు రెవిన్యూ శాఖ అధికారులకు తప్పుడు ధృవపత్రాలను సమర్పించి భారీ మోసానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని ప్రభుత్వాన్ని మోసగించిన వసంతరావు పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న ఏసీపీ తిలక్



**నందిగామ, నవంబర్ 15, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా శివనామస్మరణతో రామలింగేశ్వర స్వామి దేవాలయం మార్మోగింది.ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు దగ్గరుండి సిఐవైవిఎన్ నాయుడు ఎస్సై అభిమన్యు, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని నందిగామ సబ్ డివిజన్ ఏసిపి తిలక్ దర్శించుకున్నారు.ఏసిపి తిలక్ కు దేవాలయ చరిత్ర గురించి అర్చకులు ఏసిపికి వివరించారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన ఏసిపి నిర్వహించారు. దేవాలయ అర్చకులు ఏసిపికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఏసీపీ వెంట సీఐ వై వి ఎల్ నాయుడు ఎస్సై అభిమన్యు స్వామివారిని దర్శించుకున్నారు.



## వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పూజలు

**పామర్రు నవంబర్ 15 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు లో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. స్థానిక వేణుగోపాల స్వామి భజన సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ రాముల వారి వనసమారాధన భజన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములవారి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం జరిగిన వన భోజనాలు కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ కుమార్, పరసా సుబ్రహ్మణ్యం, చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ తదితరులు ఉన్నారు.

## కార్తీక వన సమారాధనలో మాజీ ఎమ్మెల్యే కైలే



**పామర్రు నవంబర్ 15 మేజర్ న్యూస్ :** పామర్రు మండల వైస్ ఎంపీపీ ఆరుమళ్ళ రమాదేవి ఇంటి దగ్గర జరిగిన రాములవారి కార్తీక వన సమారాధన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భజన కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ కుమార్ కు రమాదేవి దంపతులు స్వాగతం పలికి, ఆయనతో పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినీ నటుడు పోసానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**జగ్గయ్యపేట,నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పట్టణంలో టీవి5 చైర్మన్ బిఆర్ నాయుడుపై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసినటు వంటి సినీ నటుడు, నిర్మాత, రచియుత పోసాని కృష్ణ మురళీ పై టీవి5 రిపోర్టర్ కాకన బోయిన శివరామ కృష్ణ (టీవి5 శివ) స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ నాగేశ్వరరావుకు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవి5 చైర్మన్ బిఆర్ నాయుడుపై పోసాని కృష్ణ మురళీ అసభ్య పదజాలంతో చైర్మన్‌ని, టీటీడీని అలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు. విధ్వంసాలు రెచ్చగొట్టే ఇలాంటి వ్యక్తులను అసలు సహించ కూడదన్నారు.కృష్ణ మురళీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని శివరామ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ ప్రెస్ క్లబ్ మెంబర్ ముత్యాల సైదేశ్వరరావు,శ్రీనివాసరావు వెంకట్రావు,శివాజీ, బాబూరావు,రాకేష్ స్థానిక విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నేతలు



**నందిగామ, నవంబర్ 15,, మేజర్ న్యూస్:** నూతనంగా నందిగామ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యత చేపట్టిన ఏబీజీ తిలక్‌ని మర్యాదపూర్వ బిజెపి నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. కోకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,. మండల అధ్యక్షులు గంటా వెంకట్రావు, గుత్త బాలకృష్ణ. ఊటుకూరు సత్యనారాయణ. మునగంటి కామేశ్వరరావు. తుట రి కృష్ణ. యర గొర్ల లక్ష్మీనారాయణ. అనీలు. సీతారాం. తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**జి.కొండూర్ మేజర్ న్యూస్ :** మైలవరంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మైలవరం శాఖ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన "పుస్తక ప్రదర్శనను ఎంఈఓ ఎల్. బాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పుస్తక పఠనం మేధాశక్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోటెత్తిన భక్తులు



**పెడన, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలో వేంచేసి యున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నండి భక్తులు బారులు తీరారు. ఈ మేరకు ఆలయ అభి వృద్ధి కమిటీ చైర్మ న్ బళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో భక్తులకు దర్శనార్థమై ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సంద ర్భంగా కార్తీక పౌర్ణమి శోభ సంద ర్భంగా మహిళలు భారీ ఎత్తున ద్వీపా రాధనలు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా చాలా జ్వాలా మకర తోర ణం కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా వచ్చి జ్వాలాతోరణం కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలుపుతూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు,అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామంలోని చెరువు బజారు వద్ద నూతనం గా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను జి. కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, పజ్జురు శ్రీనివాసరావు,బూరుసు శివ,పజ్జురు వెంకటేశ్వర రావు,నాయకులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సహాయ ఫౌండేషన్ నేటికి 1600 సేవా కార్యక్ర మాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సహాయ సేవా క్యాంటీన్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి కే వి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 2017లో ఆవిర్భవించిన సహాయ ఫౌండేషన్ ఆనాటి నుండి ఈనాటి వరకు నిత్యం ప్రజల్లో ఉండి ఎవరైతే నిరాశ్రయులు, నిరుపేదలు ఉన్నారో వారికి తమవంతు సహాయ అందించడంలో సహాయ సభ్యులు ఎప్పుడు ముందుంటారని ఆయన అన్నారు. 8 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని అన్నారు...సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా మాట్లాడుతూ గడిచిన కాలంలో సహాయ ఫౌండేషన్ కు అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో సేవాకార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా, మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ,కార్యదర్శి అల్లాడ శ్యామల,కోశాదికారి మాజేటిలక్ష్మీకాంతం,అజ్మతున్నిస భేగం, రషీద్, అంకాల రామకృష్ణ, బట్ట దుర్గ శంకర్, ఖాజా,బడుగు ఉమ, లక్ష్మి,దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

# 'బిషప్'గా కలపాల రవికుమార్






**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆల్ ట్రూత్ బైబిల్ దిలాజికల్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ ప్రముఖ హోటల్లో గ్రాడ్యుయేషన్, బిషప్ ఆర్డినేషన్ సెర్మనీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రముఖ దైవ సేవకులు విచ్చేశారు.. అనేక సంవత్సరాలుగా విలువైన సమయాన్ని దేవుని సేవకే కేటాయించి, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ వ్యక్తిగా గుర్తించబడ్డ కలపాల రవికుమార్ 'బిషప్'గా ఆర్డినేషన్ ఇవ్వడం జరిగింది. కలపా ల రవికుమార్ జీసస్ జాయ్ మినిస్ట్రీ ఫౌండర్ గా రాష్ట్రంలో అనేక చోట్ల దేవుని వాక్య పరిచారకులుగా పేరుందిన వ్యక్తి వారి సేవలను గుర్తిస్తూ ఆల్ ట్రూత్ బైబిల్ తీరాజికల్ యూనివర్సిటీ ఆర్చ్ బిషప్ వెలుపల అబ్రహంచే బిరుదు, సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్లోని పలుచోట్ల నుంచి దైవ సేవకులు విచ్చేసి ప్రార్థన నిర్వహించారు.

# నాటు సారాను అరికడదాం.. ఆర్థిక స్థితి ఆరోగ్య స్థితిని కాపాడుకుందాం




**రెడ్డిగూడెం నవంబర్ 15, మేజర్ న్యూస్ :** నాటు సారాను అరి కడదాం గౌరవమర్యాదను ఆర్థిక స్థితిని ఆరోగ్య స్థితిని కాపాడుకుందాం అని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. అన్నేరావుపేట గ్రామంలో నవోదయం.సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు, ఇందులో భాగంగా నవోదయం లో పాల్గొన్న నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాటు సారా వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని గుండె కాలేయం మెదడు మూత్రపిండాలు పనితీరు మందగించి మరణాలు సంభవిస్తాయని నాటు సారా తయారీలో నాణ్యత లోపించిన బెల్లం పండ్ల తొక్కలు చెక్కలు అపరిశుభ్రమైన నీరు అమ్మోనియా నవాసారం పట్టిక లాంటి పదార్థాలు వాడిన సారా ను ప్రజలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షిణిస్తోందని నాటు సారాను తయారు చేయడం సేవించడం చట్టరీత్యా నేరమని ప్రజలు గౌరవ మర్యాదలు ఆర్థిక స్థితి,ఆరోగ్య స్థితి కోల్పోతారని నాటు సారాను అరికడదామని నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సుశీల దేవి, ఎస్ ఐ, బి. మోహన్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, రెడ్డిగూడెం డాక్టర్ మణి బాబు, వెలుగు ఏపిఎం బి,రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్ ఐ దుర్గా ప్రసాద్, సిబ్బంది, రామినేని వీరస్వామి నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాణావతు రమేష్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఐఓటీ వర్క్ షాప్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అనిత టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులైన మణికంఠ అతని టీమ్ సభ్యులతో మూడు రోజులపాటు జరిగిన ఇంటర్నెట్ అఫ్ తింగ్స్(ఐఓటీ) వర్క్ షాప్ శుక్రవారంతో ముగిసింది. మూడవరోజు ముగింపు కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి పాల్గొని విద్యార్థులతో ఈ మూడు రోజులు వర్క్ షాప్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ వర్క్ షాప్ విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు భవిష్యత్ లో ఏ విధంగా ఉపయోగపడుతుంది వంటి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.. అంతేకాకుండా వర్క్ షాప్ లో హాజరైన విద్యార్థులందరికీ చివరి రోజు ప్రతిభ ఆధారిత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డా. ఆర్ విజయ కుమారి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్లు అందించారు.. ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి వర్క్ షాప్స్ మరిన్ని ఏర్పాటు చేస్తామని ఆవిడ చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సమన్వయకర్త శేఖర్ బాబు వర్క్ షాప్ సమన్వయకర్త వెంకటకృష్ణ, ఎలక్ట్రానిక్స్ విభాగ బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# ఓం నమః శివాయ నామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు







**కంచికచర్ల నవంబర్ 15 మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శివాలయాలు జన సందోహంతో కిటికీటలాడాయి. ఓం నమః శివాయ నామస్మరణ తో మారుమ్రోగాయి. కార్తీక పౌర్ణమి హిందువులకి ఎంతోపవి త్రమైన రోజు. శివుడు, శ్రీమహా విష్ణువులని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి, వారి అనుగ్రహం పొందేందుకు కార్తీక మాసం ప్రత్యేకతను సంతరించుకున్నదని పురాణాలు చెబు తున్నాయి. ప్రత్యేకంగా కార్తీక పౌర్ణమి రోజున శివాలయం శ్రీ శివ సాయి క్షేత్రం భగవంతుడిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి అధికంగా ఉంది. కార్తీక మాసం అంటే శివుడికి అత్యంత ప్రీతికరమైన నెలగా చెబుతారు. ఈ మాసంలో ప్రతీ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తూ కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. శివునికి ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి రోజున స్థానిక శివాలయం,శ్రీ శివ సాయి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు క్యూలో నిలబడి శివుని దర్శించుకుని తమ కోరికలు తీరాలని పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండే కార్తీక దీపాలు వెలిగించేందుకు బారులు తీరారు. శివయ్య అభిషేక ప్రియుడు కార్తీక పౌర్ణమి నాడు శివయ్యకు జలాభిషేకం,పంచామృత అభిషేకాలు చేసి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నారు. పరమశివుడు ప్రసన్నం అయ్యి కుటుంబ కష్టాలను తొలగించి సకల సుఖ సంతోషాలను ప్రసాదించాలని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కార్తీక పౌర్ణమి పర్వదినాన అర్చకులు శివాలయాల్లో రాత్రి జ్వాలా తోరణం ప్రజ్వలన చేసి భక్తులను ప్రసన్నం చేశారు. శివాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో స్థానిక ఎస్సై రాజు భద్రత ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందారు.

# గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్లో గిరిజన అమరవీరులను స్మరించుకుంటూ జన జాతీయ గౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, గిరిజన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు స్వాభిమానం గౌరవంతో వేరొకరి సొమ్ముకు ఆశపడకుండా జీవించే వారని ప్రస్తుతించారు. వారు ఆర్థికంగా వెనుకబడినప్పటికీ సాంఘికంగా, మహిళా సాధికారతలో ఎంతో ముందు ఉంటారని అన్నారు. విద్య లేక, సరైన అవగాహన లేక కనీసం ఆధార్ కూడా పొందలేకపోతున్నారని, ఈ అంశంపై దృష్టి సారించి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గిరిజనులకు ఆధార్ నమోదుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ కీలకం కాబట్టి ఒకచోట స్థిరపడి ఉండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జిల్లా సమగ్ర అభివృద్ధిలో గిరిజనులను భాగస్వామ్యం చేయుటకు కృషి చేస్తామన్నారు. గిరిజన జాతుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర పోరాటంలో గిరిజన అమరవీరుడు బిర్సా ముండా స్ఫూర్తిని దేశవ్యాప్తం చేసే లక్ష్యంతో ఆయన జన్మదినాన్ని జన జాతీయ గౌరవ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి ధూర్జటి కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించారు. గిరిజన సంఘం నాయకులు కుంభ అయ్యప్ప స్థానిక సుకర్లబాదలో నిర్మిస్తున్న గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కారణాలు తెలుసుకొని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్రం పై భారత్ టీం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుంది



**గంపలగూడెం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం, వార్త పత్రికలు చదవడం వల్ల విజ్ఞానవంతులవుతారని పెనుగొలను గ్రామ సర్పంచ్ ఎస్ లలిత అన్నారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పెనుగొలను శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సర్పంచ్ ప్రారంభించారు. పతాకావిష్కరణ అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి జ్ఞానం పెంచుకోవాలన్నారు. పెనుగొలను జడ్పీ హై స్కూల్ హెచ్ ఎం ఎం క్రిష్టోఫర్ దేశ ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చెందిన సేవలు, గ్రంథాలయాల ప్రాధాన్యతను వివరించారు. గ్రంథాలయాల స్థాపన కోసం వెంకటరమణయ్య చేసిన కృషిని, ఉద్యమాల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వీ నరసింహారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు భావి భారత చిన్నారులకు బంగారు బాటలుగా నిలవాలన్నారు. చరిత్రలో గ్రంథాలయాలను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులు చరిత్రలో ఎందరో ఉన్నారన్నారు. ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, కథలు చదవడం, పాటలు పాడటం, డాన్స్ పోటీలు నిర్వహించి ఈనెల 20న ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ నిర్వాహకురాలు జే శ్రీలత తెలిపారు. అనంతరం చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా సేవా కమిటీ ఎం నారాయణరావు, పలువురు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ డివైడర్ ని పరిశీలించిన సీఐ వెంకటేశ్వర్లు



**జగ్గయ్యపేట,నవంబర్ 15, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో ఆటోనగర్ వద్ద వెంకట సాయి ఫుడ్ ప్లాజా (హోటల్ ) ఎదురుగా ఉన్న అక్రమ డివైడర్ ను సీఐ వెంకటేశ్వర్లు టౌన్ ఎస్ఐ 1 జి రాజు తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... బుధవారం సాయంత్రం వెంకట సాయి ఫుడ్ ప్లాజా హోటల్ ఎదురుగా ఉన్న డివైడర్ దగ్గర ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెళుతూ ప్రమాదానికి గురయ్యారు అనే విషయం విధితమే. ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో సుమారు 16 యాక్సిడెంట్లు జరగగా 8 మంది మృతి చెంద దం జరిగింది. భవిష్యత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతాయని భావించి నేషనల్ అథారిటీ వాళ్ళతో మాట్లాడి వెంటనే జెర్సీ బ్లాక్లతో డివైడర్ ని మూసి వేయడం జరిగింది. ఇంకా జెర్సీ బ్లాక్ ల మధ్యలో కొంచెం కొంచెం ఖాళీలు ఉన్నాయి ఆ ఖాళీలను కూడా జెర్సీ బ్లాక్స్ ని తెప్పించి పటిష్టంగా కంప్లీట్ చేస్తాము అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇది ఓపెన్ కాకుండా చర్యలు తీసుకుంటాము అని అన్నారు. ఇక్కడినుంచి షేర్ మహమ్మద్ పేట గ్రామానికి, ఆటోనగర్ కి వెళ్లడానికి ఈ డివైడర్ ని ఉపయోగిస్తున్నారు అని అన్నారు. షేర్ మొహమ్మద్ పేట, ఆటోనగర్ వారు అండర్ పాస్ ద్వారా వెళ్లాలని ఇక్కడ ప్రమాదాలు జరగకుండా సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీప కాంతులతో కళకళలాడిన ఆలయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్,** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దివిసీమ లోని ఆలయాలు కార్తీక దీప కాంతులతో కళకళలాడాయి. కార్తీక పౌర్ణమి శివునికి, విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు కావడంతో కార్తీక పౌర్ణమి నాడు దీపం వెలిగిస్తే తెలిసీ తెలిక చేసే పాపాలన్నీ హరించుకు పోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రా భిషేకం చేయిస్తారు. ఈ విశిష్ట దినాన సత్యన్నారాయణ వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్ఠం. ప్రధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సము ద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. నదిలో స్నానం చేసే అవకాశం లేనివారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవుని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి ఈ ఒత్తులు. కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు. ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేని వారు ఇంట్లోనే దేవునిముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం దక్కుతుంది. కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖసౌఖ్యాలు, పరలోకంలో ముక్తి లభిస్తాయని భక్తుల నమ్మకం. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక రాజ రాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయం( శివాలయం) లోస్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయం వద్ద సహస్ర దీపారాధన కార్యక్ర మం చేసి ఉసిరి చెట్టుకి పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వ్యాకనూరు అశ్వరావు పాలెం మోదుమూడి దక్షిణ చిరుగోలంక గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కళకళలాడాయి, శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు సహస్ర దీపారాధన లో పాల్గొని శివలింగ ఆకారంలో ప్రమిదలను వెలిగించారు.

## వాటర్ ప్లాంట్‌ను పునః ప్రారంభించిన ఎంపీపీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం, జి.కొండూరు గ్రామంలోని పులివాగు పక్కన ఉన్న వాటర్ ప్లాంట్ గత వరదల కారణంతో దెబ్బతినడం వల్ల, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాన్ని బాగుచేయించడం జరిగింది. ఈ వాటర్ ప్లాంట్ ను ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, గ్రామ సర్పంచ్ మండల అరుణతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పజ్జూరు శ్రీనివాస రావు, పజ్జూరు వెంకటేశ్వరవు, మాజీ స ర్పంచ్ చందా చిన్న నాగయ్య,బత్తిన శ్రీనివాస్, పజ్జూరు రామకృష్ణ,పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**మొవ్వ (నవంబర్ 15) మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునే సముద్ర స్నానంలో ఆచరించి మండలంలోని ఆయా గ్రామాల్లో గల శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొవ్వ, కూచిపూడి, చిన్నముత్తేవి, నిడుమోలు, పెదపూడి, కాజా, గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మొవ్వ శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం లో దీపారాధనలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు మొవ్వ బుచ్చి రామ రవీంద్రనాథ్ ఠాగూర్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుంది



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం లోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాల్ రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మేధోశక్తి పెరుగుతుందని తెలిపారు. పాఠశాలలో అంగన్వాడి టీచర్ ఆదిరాల కనకదుర్గ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖో - ఖో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రంథాలయ శాఖ అధికారిణి సుజాత పర్యవేక్షించగా, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు



**మొవ్వ (నవంబర్ 15) మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా గ్రంథాల శాఖ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రమైన మొవ్వ శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్ సాంబశివరావు పుస్తక పఠనం ద్వారా ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం గ్రంథాలయాల ఉపయోగం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి కృష్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామర్రు నవంబర్15 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలం పరిధిలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలో ఉన్న అన్ని సబ్ స్టేషన్లలో మరమ్మతులు, అలాగే విద్యుత్ లైన్ ల మరమ్మతులు చేస్తున్న కారణంగా నిలిపివేస్తున్నామన్నారు. మండల పరిధిలోని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా ఉండవల్లి శ్రీదేవి బాధ్యతలు





## అభినందనలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి పుట్ల రమణ

## దళిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దళిత నాయకులకు శ్రీదేవి హామీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఛైర్పర్సన్ గా బాధ్యత లు స్వీకరించిన ఉండవల్లి శ్రీదేవి ని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపినట్లు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి పుట్ల రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ దళిత నాయకులు జాతికి అంకిత భావం తో పనిచేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో వున్న సమస్యలను, జాతి అవసరాలును తమ దృష్టికి తీసుకుని రావాలని ఆమె కోరారు. దళిత సమస్యల పరిష్కారానికి దళితుల అశాజ్యోతి చంద్రబాబు దృష్టికి తాను తీసుకెళ్తానని తనని కలసిన పార్టీ దళిత నాయకులకు హామీ ఇచ్చారని పుట్ల రమణ చెప్పారు. పార్టీ కార్యక్రమం లు పథకాలు జాతికి అందించే సారదులుగా దళితులు కృషి చేయాలనీ ఆమె ఆకాంక్షించినట్లు రమణ తెలిపారు ఇంకా రమణ పుట్టిన రోజు సందర్భంగా కేక్ ను ఛైర్పర్సన్ శ్రీదేవి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఎస్సి సెల్ కార్యదర్శి పుట్ల రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన వాస మునయ్య తిరువూరు నియోజకవర్గం నుండి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఆంజనేయులు గ ఎస్సీ సెల్ తూర్పు నియోజకవర్గం సెక్రటరీ మర్చిపోకు విజయ్, 17వ డివిజన్ బూతు కన్వీనర్ మందుల వీరాస్వామి మల్లెల రామకృష్ణ ఆర్కే రాజేష్ శ్రీనివాస్ కొమ్ము ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన





**విజయవాడ, మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 2 రోజు బందరు రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వ హించారు. ఈ కార్యక్రమమం మెట్రో ఎస్.బి.ఐ రీజనల్ మేనేజర్ ఏవిఆర్. సుబ్బారావు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో గ్రంథాలయంలోని వివిధ రకాల సాహిత్యం, కథలు కవితలు ఆరోగ్యం, జ్యోతిష్యం వాస్తు, సైకాలజి, పోటీ, జీవిత చరిత్రలు, పుస్తకాలను ప్రదర్శించబడేను. ప్రదర్శన తిలకించిన ఆర్ఎం విద్యార్థులను ఉద్దేశించి గతంలో నేను చదివిన పుస్తకాలు ఇందులో ఉన్నవి. పుస్తకాలు ఎంతో విలువైనవి. మీరు యుపిఎస్సి ప్రిపేరు అవ్వాలి అనుకున్నారు తప్పకుండా గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పుస్తకాలు చదవాల్సిందే చరిత్రలు తెలుసుకోవాల్సింది చరిత్రలు బయట మనకు ఎక్కడ దొరకవు గ్రంథాలయంలోనే ఉంటాయి కాబట్టి ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక గంట కుదరన్ పక్షంలో అరగంట అయినా పుస్తకం చదవడం అలవాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గ్రంథాలయాధికారి రమాదేవి ఆర్ఎంని సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జూనియర్స్ సీనియర్ కళాశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడెను. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, బి ఐ మేనేజర్ గ్రంథాలయ సిబ్బంది వై ధనలక్ష్మి బి రమేష్ కె రాంబాబు ఈజీఎస్ కుమార్ పి నాగమణి వివిధ స్కూల్స్ విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.

# 30 సం.ల ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమ పోరాటంలో సభను జయప్రదం చేయండి



## రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గాంధీనగర్ ఫిలింఛాంబర్ లో ఈ నెల 16న శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే 30 సంవత్సరాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమ పోరాటంలో సభను జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీనగర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యాలయంలో మొదటి తరం నాయకత్వం యొక్క శ్రమ ఫలితం తెలియాలనే ఉద్దేశంతో, మొదటి తన నాయకత్వాన్ని గుర్తించే విధంగా జరుగు సభ యొక్క కరపత్రాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ అధ్యక్షతన జాతీయ నాయకులు పరస రామయ్య మాదిగ అర్బన్ ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని భావిస్తున్నాం ఎంతోమంది ప్రాణబలి త్యాగాల ఫలితంగా మొదటి తరం ప్రధాన పాత్ర అని కూడా తెలియజేస్తున్నాం కానీ ఈరోజు బాడుగ నేత మాత్రమే సాధించినట్లుగా ఆంధ్ర లో విజయోత్సవ సభలు జరుపుతున్నాడు. జాతి ప్రయోజనాలు కాకుండా తన సొంత ప్రయోజనాల కోసం చేస్తున్న మోసాన్ని మాదిగలు గుర్తించాలని తెలియజేస్తున్నాం.

వర్గీకరణలో కొన్ని సవరణలు ఉన్నాయి అవి గుర్తు ఎరగాలని జాతికి గుర్తు చేస్తున్నాం వర్గీకరణ ద్వారా మాదిగ జాతి ఉప కులాలకు పూర్తి న్యాయం జరిగే కార్యచరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో మొదటి తరం ఇప్పటి నాయకత్వం కలసి తీసుకునే నిర్ణయానికి మనమందరం చేయూతని ఇచ్చి మాదిగ జాతిని మేల్కొనేలా ఉమ్మడి కార్యచరణ ద్వారా సాధించుదాం పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అర్బన్ నాయకులు చుక్కా నరేష్ మాదిగ మాతంగి సంజయ్ మాదిగ ఆలేటి ఏసు పాదం మాదిగ వీర్ల అన్వేష్ బాండ్ జాగర్లమూడి బాలాజీ మాదిగ మాదిగ కిన్నెర సృజన్ మాదిగ నోవా మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్, ఎమెనిటీస్, ప్లానింగ్ అంశాలపై రివ్యూ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** 12వ డివిజన్‌లో జిమ్ సెంటర్ లో జరిగిన వార్డు వైస్ రివ్యూ మీటింగ్‌లో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ కమి షనర్ వేంకటేశ్వర రావు, సహాయక వైద్యాధికారి డాక్టర్. బాబు శ్రీనివాసన్, స్పెషల్ ఆఫీసర్ వసీం బేగ్, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొని 12వ వార్డులోని శానిటేషన్, ఎమెనిటీస్, ప్లానింగ్ తదితర అంశాలపై రివ్యూ చేశారు. సచివాలయ సిబ్బందికి ఎన్ పిసిఐ, జియో ట్యాగింగ్ సర్వే విషయమై తగు సూచనలు చేశారు.

## 20న ఉమ్మడి కృష్ణాజిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు, బహిరంగ సభ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీ విజయవాడ, జింఖానా గ్రౌండ్స్ లో ఉమ్మడి కృష్ణాజిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు, బహిరంగ సభ విజయవంతనికై వేలాదిగా తరలిరావాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహా జననేత మందా కృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. గన్నవరం నియోజకవర్గం లోని అంబాపురం, పాతపాడు, నున్న గ్రామాలలో పర్యటించి... ఆ గ్రామాలలో ఉన్న పెద్దలను, యువకులను, ముఖ్యులను కలిసి బహిరంగ సభ విజయవంతనికై సమాచారాన్ని చేరవేసి ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలిరావాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ పీ జాతీయ నాయకులు మందా వెంకటేశ్వర రావు మాదిగ, ఎంఎస్ పి నాయకులు మంద వేణు మాదిగ తదితరులు పాల్గొన్నారు.





18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999